

రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న జిల్లా సన్‌ప్రీత్‌సింగ్

## సీఎం సభ ఏర్పాట్ల పరిశీలన

మెట్‌పల్లి, అక్టోబర్ 31: ఈ నెల3న కోరుట్లలో తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. కోరుట్ల పట్టణ శివారు, మెట్‌పల్లి మండలం చౌలమద్ది శివారు నడుమ పెద్దగుండు సమీపంలో ప్రజా ఆశీర్వాద సభ కోసం ఎంపిక చేసిన దాదాపు 12 ఎకరాల స్థలంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. సీఎం సభా వేదిక, హెలీప్యాడ్, పార్కింగ్ స్థలాలు, ప్రజలు వచ్చిపోయే మార్గాలతో పాటు సీఎం పర్యటనకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను ఎస్పీ పరిశీలించి భద్రతా ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక్కడ మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి, మెట్‌పల్లి, కోరుట్ల సీఐలు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, ఎస్ఐలు కిరణ్‌కుమార్, చిరంజీవి, నాయకులు జిందం లక్ష్మీనారాయణ, పుప్పాల ప్రభాకర్, ప్రభు ఉన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు
- ఓబులాపూర్ చెక్‌పోస్టు వద్ద రూ.1.50 లక్షలు పట్టివేత



ఓబులాపూర్ చెక్‌పోస్టు వద్ద పట్టుబడిన నగదుతో అదనపు ఎస్పీ

మల్లాపూర్, అక్టోబర్ 31: ఎన్నికల కమిషన్ నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు అన్నారు. మంగళవారం జిల్లా సరిహద్దు గ్రామమైన ఓబులాపూర్ శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి వ్యవహరించాలని, ఏదైనా సమాచారం ఉంటే తమ పోలీస్‌శాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే చెక్‌పోస్టు వద్ద నుంచి వచ్చి, పోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిబ్బంది సూచించారు. తనిఖీల్లో భాగంగా నిర్మల్ జిల్లా గోసంపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర ఎలాంటి అనుమతులు లేకుండా కలిగి ఉన్న రూ.1.50 లక్షల నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఇక్కడ మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి, సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ నవీన్‌కుమార్, నాయబ్ తహసీల్దార్ శ్రావణి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పలకలు, నోట్ పుస్తకాల పంపిణీ



పలకలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న పెంట లింబాద్రి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 31: వేములకుర్తి గ్రామంలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రంలో ఉమ్మడి జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీ కార్యదర్శి డాక్టర్ పెంట లింబాద్రి 25 మందికి విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్ కొమురం మాధవీదేవి, ప్రధానోపాధ్యాయుడు నవీన్, నాయకులు కల్లెడ నరేందర్, మగ్గిడి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న హుండీ ఆదాయం రూ. 72 వేలు

కోరుట్ల, అక్టోబర్ 31: పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 72,150 సమకూరినట్లు ఆలయ ఈవో విక్రమ్ తెలిపారు. దేవాదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రవికిషన్ పర్యవేక్షణలో హుండీ విప్పి లెక్కించగా.. ఆలయ అర్చకులు భీర్నంది నర్సింహాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ పైడివల్లి నర్సయ్య, భక్తులు ఉన్నారు.

# బీఆర్ఎస్ వెంటే మేమంతా

- పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు
- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల, అక్టోబర్ 31: బీఆర్ఎస్ వెంటే మేమంతా అని పార్టీలో చేరుతున్నారు కాంగ్రెస్, బీజేపీ నేతలు. మంగళవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ హమీద్, అదే పార్టీకి చెందిన నాయకులు నద్దు, ఇమ్రాన్, అస్లాం, ఫహద్, గోసంగి సంఘం మాజీ అధ్యక్షుడు సోరుపాక సాంబయ్య, గౌరవాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి దాసరి చిరంజీవి, మంత్రి మహేశ్ బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల గెలుపే లక్ష్యంగా పని చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు గడ్డమీద పవన్, ఎంపీపీ తోట నారాయణ, మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీం, జిల్లా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, కౌన్సిలర్లు కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



కోరుట్ల : మాజీ కౌన్సిలర్ హమీద్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

# సంజయ్ కల్వకుంట్లను ఆశీర్వదించండి



మెట్‌పల్లి : మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న కల్వకుంట్ల సరోజన



కోరుట్ల: మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, ప్రజా ప్రతినిధులు

- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి
- గడపగడపకూ ప్రచారంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు

మెట్‌పల్లి, అక్టోబర్ 31: సేవా భావంతో రాజకీయాల్లోకి వస్తున్న తన కొడుకు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి సరోజన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలోని 22వ వార్డులో విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటా తిరుగుతూ తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, మళ్లీ ప్రభుత్వం వచ్చాక చేపట్టబోయే కొత్త పథకాలను వివరించారు. తన భర్త విద్యాసాగర్‌రావును నాలుగు సార్లు ఆదరించి గెలిపించారని, అదే స్ఫూర్తితో మరింతగా సేవలు అందించేందుకు తన కొడుకును ఆదరించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, ఉపాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు భీమనాతి భవాని, ఒజ్జెల బుచ్చిరెడ్డి, ఉజగిరి లక్ష్మి, మార్గం లక్ష్మి, ఎనగందుల వనజ, ద్యావతి అరుణ, సురక్ష, నాయకులు లింగంపల్లి సంజీవ్, రాయల్‌నాయక్, జియా, అలీం, సారధిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి : భోజనం ప్యాకెట్‌ను అందజేస్తున్న కౌన్సిలర్ భవాని

### కల్వకుంట్ల సంజయ్ గెలుపు కోసం అన్నదానం

**మెట్‌పల్లిలో ఓ హోటల్ నిర్వాహకుడి అభిమానం**

మెట్‌పల్లి, అక్టోబర్ 31: కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ భారీ మెజార్టీతో గెలవాలని ఆకాంక్షిస్తూ మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గల మీనాక్షి ఉడిపి హోటల్ నిర్వాహకుడు భీమనాతి సత్యనారాయణ ప్రతిరోజూ ఐదుగురు నిరుపేదలకు అన్నదానం చేస్తూ తన అభిమానాన్ని చాటుకుంటున్నాడు. మంగళవారం 22వ వార్డు కౌన్సిలర్ భీమనాతి భవాని చేతుల మీదుగా భోజనం ప్యాకెట్‌ను పంపిణీని ప్రారంభించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకూ ప్రతిరోజూ ఐదుగురికి ఉచితంగా అన్నదానం చేస్తామని సత్యనారాయణ తెలిపారు.

### వార్డుల్లో ప్రజాప్రతినిధులు ప్రచారం

కోరుట్ల, అక్టోబర్ 31: పట్టణంలోని 11, 26వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 3వ వార్డులో కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ, ఎంఐఎం కౌన్సిలర్ సాబీర్ అలీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు తీరును వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందించారు. ఇక్కడ కౌన్సిలర్లు యాటం పద్మ, బలిజ పద్మ, కో ఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కల్యాణి, నాయకులు యాటం కృష్ణ, అన్నం రాజమౌళి తదితరులున్నారు.

## మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి

# హేయమైన చర్య

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 31: ఎంపీ ప్రభాకర్ రెడ్డిపై దాడి హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏలాల దశరథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం గోదూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అ న్నారు. సీఎం కేసీఆర్ మూడో సారి సీఎం అవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంతో సర్పంచ్ సోమ ప్రభాకర్, బీఆర్ఎస్ నా యకులు జగన్‌రావు, తిరుపతిరెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 31: ప్రతిపక్షాలకు ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే సత్తా లేకనే మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డారని, ఇది దుర్మార్గపు చర్య అని బీఆర్ఎస్ మెట్‌పల్లి మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం మెట్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్న ఓటర్లు బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టనున్నారని తెలిపారు. సమావేశంలో మెట్‌పల్లి ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజరెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు గడ్డం రాంరెడ్డి, నాయకులు ఆరెళ్ల రాజాగౌడ్, ముదాం నర్సింహులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలను వినియోగించుకోవాలి

మల్లాపూర్, అక్టోబర్ 31: మొగిలిపేట గ్రామంలో మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సహకారంతో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ ప్రారంభించారు. శిబిరంలో 75 మందికి పరీక్షలు నిర్వహించగా, ఇందులో 52 మందిని కంటి శస్త్ర చికిత్సల నిమిత్తం ప్రత్యేక బస్సులో రేకుర్తి కంటి దవాఖానకు తరలించినట్లు సభ్యులు పేర్కొన్నారు. ఇక్కడ వైద్యుడు ప్రభాకర్, రీజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, అధ్యక్షుడు సంజీవ్, కార్యదర్శి తోట రాజారెడ్డి, మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి, సభ్యులు తోకల రాజు, మిట్టపల్లి మహేశ్, రాణవేని లింబన్న, మార్గం రాజేశ్వర్, ముత్యాల రమేశ్, మోర సతీశ్, బెజ్జారపు ధనుశ్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మారుతీనగర్, అక్టోబర్ 31: పట్టణంలో సెక్షన్–1 పరిధిలో టౌన్–2 ఫీడర్ మరమ్మతుల నేపథ్యంలో బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో అధికారి జక్కుల అమరేందర్ మంగళవారం పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.